# కాంగ్రెస్‌ను నమ్మి ఓట్లేస్తే ఆగమే...

- ఆరు గ్యారెంటీలు పచ్చి భూటకం
- సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం
- బీఆర్ఎస్ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి
- భూదాన్‌పోచంపల్లి మండలంలో ఎన్నికల ప్రచారం


దొంతూరులో మాట్లాడుతున్న భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 11 : కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేస్తే ప్రజల బతుకులు ఆగమవుతాయని, రాబంధుల రాజ్యమవుతుందని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలో అంతమ్మగూడెం, దోతిగూడెం, జిబ్లక్‌పల్లి, దంతూరు, వంకమామిడి, ధర్మారెడ్డిపల్లి, శివారెడ్డిగూడెం, జలాల్పురం, మెహర్‌నగర్, భీమనపల్లీ, కనుముక్కల గ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో డప్పు వాయిద్యాలతో ప్రజలు జననీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రోడ్ షో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే కటిక చీకటిని, ఆరు గ్యారెంటీ పథకాలు పచ్చి భూటకమని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు అందరూ సీఎంలేనని, ప్రజా సమస్యలు పట్టవని చెప్పారు. ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్ ఎత్తుగడ వేస్తుందని, అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయాలని కోరారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి వెనుక చంద్రబాబునాయుడు ఉన్నాడని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో నియోజవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రజల ఆశీర్వాదంతో భువనగిరి గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగురవేయునున్నట్లు తెలిపారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీ కోట పుష్పలతామల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్ యాదవ్, రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ కొలుపుల అమరేందర్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ రావుల శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాటి సుధాకర్‌రెడ్డి, చిలువేరు బాలనరసింహ, సర్పంచ్ ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు సామ రవీందర్‌రెడ్డి, బత్తుల మాధవీశ్రీశైలంగౌడ్, మార్కెట్ డైరెక్టర్లు ముత్యాల మహిపాల్‌రెడ్డి, పగిళ్ల సుధాకర్‌రెడ్డి, సర్పంచులు వస్పరి పారిజాతామహేశ్, పగిళ్ల స్వప్నారాంరెడ్డి, దోటి కుమార్, పిసర్ల మంజుల మైపాల్‌రెడ్డి, కోట అంజిరెడ్డి, పర్ని రజితామల్లారెడ్డి, సిర్పంగి స్వాతి, కంటె రాములు, రావుల శ్రీదేవి, ఆర్ల లింగస్వామి, నాయకులు కాసుల చిన్నసత్తయ్య, గోరుగంటి ముత్యాలు, ముద్దం సత్యం, మందాడి మహేందర్‌రెడ్డి, సుర్వి శివకుమార్, కాటం రాజు, సరసని నర్సిరెడ్డి, పీసర్ల రవీందర్‌రెడ్డి, వారాల రామచంద్రారెడ్డి, సుర్కంటి జంగారెడ్డి, ఆర్ల వెంకటేశం, బోదాసు సత్తయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు


ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణానికి చెందిన ఈగల్ టీం 30మంది, గ్రేస్ బాల్ టీం 30మంది, బేడ బుడగ జంగాలు 70మంది, దోతిగూడెం, అంతమ్మగూడెం, జిబ్లక్‌పల్లి, దంతూరు, ధర్మారెడ్డిపల్లి నుంచి 300 మంది కాంగ్రెస్ కార్యకర్తలు శనివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో టీడీపీ సీనియర్ నాయకుడు కొంగరి వెంకటేశం, ఉద్యమకారుడు ముసునూరు యాదగిరి, కాంగ్రెస్ నాయకులు గునిగంటి యాదగిరి, రేవనపల్లి గోదాసు శ్రీనుతో పాటు పలువురు ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీ కోట పుష్పలతామల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతు కే జెండగే

# అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

- కలెక్టర్ హనుమంతు కే జెండగే

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 11 : పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించే ఎన్నికల్లో అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే కోరారు. శనివారం ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాకు నియమించబడిన జనరల్ అబ్జర్వర్ సీఎన్ మహేశ్వరన్, పోలీసు అబ్జర్వర్ విపుల కుమార్, ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ రాకేశ్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఆలేరు నియోజకవర్గానికి సంబంధించి 309 పోలింగ్ కేంద్రాలు, భువనగిరికి సంబంధించి 257 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నిర్వహణకు కావలసిన వాహనాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఈనెల 17న సాయంత్రం పోటీలో ఉన్న అభ్యర్థులతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల నిబంధనలను వివరించడం జరుగుతుందని తెలిపారు. ఫిర్యాదుల కోసం 8519942273 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. అలాగే పోలీసు అబ్జర్వర్ విపుల్ కుమార్ 8977073601, ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ రాకేశ్ కుమార్ 8519944352 నంబర్లలో అందుబాటులో ఉంటారని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజేశ్‌చంద్ర, అదనపు కలెక్టర్లు భాస్కర్‌రావు, వీరారెడ్డి, భువనగిరి ఆర్డీఓ అమరేందర్ పాల్గొన్నారు.

### కౌంటింగ్ కేంద్రాల పరిశీలన

భువనగిరి కలెక్టరేట్ : పట్టణంలోని అరోరా ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను జనరల్ అబ్జర్వర్ సీఎన్ మహేశ్వరన్, పోలీసు అబ్జర్వర్ విపుల్ కుమార్, ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ రాకేశ్‌కుమార్ శనివారం పరిశీలించారు. కలెక్టర్ హనుమంత్ కే జెండగే పాల్గొన్నారు.


10వ వార్డులో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కూతురు మన్వితారెడ్డి

## బీఆర్ఎస్ ప్రచార జోరు

భువనగిరి అర్బన్, నవంబర్ 11 : పట్టణంలోని 10, 26వ వార్డుల్లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కూతురు మన్వితారెడ్డి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, వార్డు నాయకులు కంచర్ల నిర్మల, బింగి నరేశ్, శీలం క్రాంతి, కంచనపల్లి నర్సింగ్‌రావు, దండు కృష్ణ, అఖిల్, నితీశ్, సూరజ్, శివ, శ్రీను, అజయ్, శ్రవణ్ పాల్గొన్నారు.

వలిగొండ : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు కోసం ఆయన సతీమణి పైళ్ల వనితారెడ్డి శనివారం మండలంలోని అప్పారెడ్డిపల్లి, అరూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిట్టెడి జయమ్మ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, చిట్టెడి జనార్దన్‌రెడ్డి, మర్రి వెంకటేశం, ఆవుల స్వామి, కరుణాకర్‌రెడ్డి, జినుకల దానయ్య, తుమ్మల సంతోష్ పాల్గొన్నారు.

వలిగొండ : పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీరాముల రాగరాజు, పబ్బు వెంకటరమణ, పబ్బు స్వామి, బల్గూరి నరేశ్‌రెడ్డి, మల్లేశం, కొండూరి వెంకటేశం, జొర్క నర్సింహ, ఎండీ సలీం, శ్రీను, వలయ్య, స్వామి, దక్షిణాచారి పాల్గొన్నారు.


వలిగొండ : అరూరులో సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి పైళ్ల వనితారెడ్డి


వలిగొండలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


బండారు జయశ్రీకి పురస్కారాన్ని అందిస్తున్న ప్రభుత్వ సలహాదారు రమణాచారి

## బండారు జయశ్రీకి విశిష్ట సేవా పురస్కారం

భువనగిరి అర్బన్, నవంబర్ 11 : భువనగిరి పట్టణానికి చెందిన బండారు జయశ్రీ పలు సేవా కార్యక్రమాలు చేసిన సందర్భంగా తెలుగు సాహిత్య కళా పీఠం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శనివారం విశిష్ట సేవ పురస్కారాన్ని ప్రభుత్వ సలహాదారు కేవీ. రమణాచారి అందజేశారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు అభినందనలు తెలిపారు.

# బీఆర్ఎస్‌కే టీ ఎమ్మార్పీఎస్ మద్దతు

- ఆ సంఘం రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు గణేశ్‌మాదిగ


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు గణేశ్‌మాదిగ

భువనగిరి అర్బన్, నవంబర్ 11 : దళితుల అసైన్డ్ భూములకు పట్టా ఇస్తున్న బీఆర్ఎస్ పార్టీకే టీఎమ్మార్పీఎస్ మద్దతు ఉంటుందని ఆ సంఘం రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు చిలకమ్మ గణేశ్‌మాదిగ అన్నారు. శనివారం పట్టణంలోని ఓ హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 5న హైదరాబాద్‌లో జరిగిన మాదిగల యుద్ధభేరి సభలో వచ్చే ప్రభుత్వంలో మాదిగలకు మంత్రివర్గంలో స్థానం కల్పిస్తామని, హైదరాబాద్ నగరంలో మాదిగ భవనం రెండు ఎకరాలతో నిర్మిస్తామని, దళిత బంధు పథకం మొదటి అవకాశం టీఎమ్మార్పీఎస్ నాయకులకే ఉంటుందని, దళితులకు ఉన్నటువంటి అసైన్డ్ భూములకు పట్టా చేస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి హరీశ్‌రావు చెప్పారన్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌కే టీఎమ్మార్పీఎస్ మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో భువనగిరి మండల ఇన్‌చార్జి చింతల శంకర్, వలిగొండ మండలం ఇన్‌చార్జి గంగారం రమేశ్, పోచంపల్లి మండల ఇన్‌చార్జి గురు భిక్షపతి, బీబీనగర్ మండల ఇన్‌చార్జి ఉట్ల యాదగిరి, సీనియర్ నాయకులు సూరుపంగ సుగుణ, బొడ్డు నరసింహారావు, పల్లెపాటి నరసింహారావు, కోట సుధాకర్, కొండమడుగు రాములు, కొండాపురం శీను, కొండాపురం నరసింహ, భూపతి కుమార్, అంజయ, అశోక్, మనమ్మ, జంగమ్మ, స్వామి, మైలారం రామచంద్ర, అండమ్మ పాల్గొన్నారు.